www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 26 జనవరి 2023

5

పశ్చిమ గోదావరి

11న జాతీయ లోక్ అదాలత్

ప్యానల్ లాయర్ లోకేశ్వరరావు

ప్రజాశక్తి - పాలకోడేరు

వచ్చే నెల 11న సోమవారం అన్ని కోర్టు సముదాయాల వద్దా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ప్యానల్ లాయర్ బి.లోకేశ్వరరావు అన్నారు. విస్సాకోడేరు గ్రామ సచివాలయం వద్ద భీమవరం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్యానల్ లాయర్ లోకేశ్వరరావు అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్వరరావు మాట్లాడుతూ ఆయా కోర్టులో పెండింగ్‌లో ఉన్న, రాజీపడదగిన, క్రిమినల్, సివిల్, చెక్ బౌన్స్ కేసులను కక్షిదారులు పరిష్కరించుకోవాలన్నారు. రాజీ మార్గమే రాజమార్గంగా భావించి లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎస్.రమేష్, సునీల్ కుమార్, కమల్ రాజు, సచివాలయ కార్యదర్శి జార్జ్‌ప్రసాద్, వాలంటీర్లు పాల్గొన్నారు.

రిపబ్లిక్ డే వేడుకలకు రంగం సిద్ధం

ఏర్పాట్లను పరిశీలించిన ఎస్‌పి రవిప్రకాష్, జెసి మురళీ

ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ మురళి

74వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను, పోలీసు పెరేడ్ రిహార్సల్స్‌ను పరిశీలిస్తున్న జిల్లా ఎస్‌పి రవి ప్రకాష్

ప్రజాశక్తి - భీమవరం, భీమవరం రూరల్

స్థానిక కలెక్టరేట్ వద్ద పెరేడ్ గ్రౌండ్‌లో 74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా గురువారం నిర్వహించనున్న కవాతుకు సంబంధించిన రిహార్సల్స్‌ను ఎస్‌పి రవిప్రకాష్, భీమవరం డిఎస్‌పి శ్రీనాథ్ బుధవారం పరిశీలించారు. తొలుత గౌరవ వందనం స్వీకరించి డిఎస్‌పి శ్రీనాథ్‌తో జాతీయ పతాకం ఎగుర వేయించారు. అనంతరం పెరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి పోలీసు బలగాల కవాతును పరిశీలించారు. అనంతరం ఆర్మడ్ డిఎస్‌పి సత్యనారాయణకు, పెరేడ్ కమాండర్, ఆర్మడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌కు పలు సూచనలు చేశారు. అనంతరం అతిధుల, పౌరుల గ్యాలరీలు, స్టాల్స్, శకటాల ప్రదర్శన ప్రాంతాలను పరిశీలించారు. ఈ వేడుకలకు అతిథులు, ప్రముఖులు, విద్యార్థులు హాజరు కానున్నందున అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, తాగునీటి సదుపాయం, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు ఎస్‌పి ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్‌పి రవిప్రకాష్ మాట్లాడుతూ కొత్త జిల్లా కేంద్రం భీమవరంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎఎస్‌పి ఎవి.సుబ్బరాజు, భీమవరం డిఎస్‌పి బి.శ్రీనాథ్, ఎఆర్ డిఎస్‌పి ఎం.సత్యనారాయణ, వన్‌టౌన్ సిఐ అడబాల శ్రీను, ట్రాఫిక్ సిఐ జి.దాసు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

భీమవరం కలెక్టరేట్ ప్రాంగణంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ జెవి.మురళి అన్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను బుధవారం ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా జనరేటర్లను సిద్ధం చేసుకోవాలన్నారు. సౌండ్ సిస్టమ్‌ను ఒకటికి రెండుసార్లు తనిఖీ చేయాలన్నారు. లైవ్ స్ట్రీమింగ్‌కు అవసరమైన ఇంటర్‌నెట్ సౌకర్యాన్ని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. శాఖలవారీగా వివిధ అభివృద్ధి పథకాలపై శకటాల ప్రదర్శన ఒక క్రమ పద్ధతిలో సాగాలని సూచించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలకు సంబంధించిన ఏర్పాట్లను డిఇఒ ముందుగానే పరిశీలించాలన్నారు. గణతంత్ర వేడుకలను తిలకించడానికి వచ్చే ప్రజలకు తాగునీరు, అవసరమైన ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.

సచివాలయ సిబ్బంది ఉత్తమ సేవలందించాలి

జిల్లా జాయింట్ కలెక్టర్ మురళి

ప్రజాశక్తి - భీమవరం

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా సచివాలయ సిబ్బంది మంచి సేవలు అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జెవి.మురళీ అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని 12, 13, 15, 16వ వార్డు సచివాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టిక, సంక్షేమ పథకాల క్యాలెండర్, గడువులోగా ప్రజా సమస్యల పరిష్కార నివేదిక తదితర వాటిని జెసి పరిశీలించారు. ఈ నెలలో ప్రభుత్వం అమలు చేసే పథకాలకు సంబంధించి లబ్ధిదారుల జాబితాను సోషల్ ఆడిట్ చేశారా లేదా అనేది పరిశీలించారు. ఆయా నెలల్లో ప్రభుత్వం అమలు చేసే సంబంధిత పథకాల అర్హుల జాబితాను ప్రతినెలా సచివాలయంలో ప్రదర్శించాలన్నారు. ప్రజలకు అవసరమైన అన్ని రకాల సేవలను ఇంటి వద్దే అందించేందుకు సచివాలయ వ్యవస్థ ఎంతో కీలకమని, సచివాలయ ఉద్యోగులు సక్రమంగా విధులు నిర్వర్తించి ప్రభుత్వ పథకాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలని అన్నారు. సచివాలయంలో అన్ని రకాల ప్రభుత్వ పథకాల పోస్టర్లు కచ్చితంగా ప్రదర్శించేలా చూడాలన్నారు. సచివాలయంలో ఉన్న అర్జీల నమోదు రిజిస్టర్‌ను పరిశీలించి తిరస్కరించిన అర్జీల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. జెసి వెంట తహశీల్దార్ వై.రవికుమార్, మున్సిపల్ సహాయ కమిషనర్ బి.జ్యోతిలక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న జెసి మురళీ

మానసికోల్లాసానికి పర్యాటక ప్రదేశాలు దోహదం

జిల్లా సెట్‌వెల్ మేనేజర్ సత్యనారాయణ

ప్రజాశక్తి - భీమవరం

మానసికోల్లాసానికి పర్యాటక ప్రదేశాలు ఎంతో దోహదపడతాయని జిల్లా సెట్‌వెల్ మేనేజర్ పివిఎన్ సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆర్ఆర్‌డిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పర్యాటక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా పర్యాటక శాఖ బ్రోచర్లను జిల్లా సెట్ వెల్ మేనేజర్ పివిఎన్ సత్యనారాయణ, పర్యాటక శాఖ జిల్లా మేనేజర్ పట్టాభిరామన్న, కళాశాల ప్రిన్సిపల్ నీకటే ప్రసన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటకంగా అనేక ప్రదేశాలు ఉన్నాయని తెలిపారు. పర్యాటకంగా జిల్లా అభివృద్ధి పథంలో పయనించే దిశగా అనేక చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. జిల్లాలోని అనేక ప్రదేశాలు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయన్నారు. పర్యాటక శాఖ జిల్లా మేనేజర్ పట్టాభిరామన్న మాట్లాడుతూ ప్రకృతిని ప్రేమిస్తే మనకు తిరిగి మంచి ఆహ్లాదకర వాతావరణాన్ని ఇస్తుందన్నారు. విద్యార్థులు అనేక ప్రాంతాలు పర్యటించి కొత్త విషయాలు తెలుసుకోవాలని అన్నారు. జిల్లాలో కొల్లేరు, ఆటపాక, బుద్ధిజం ప్రాంతాలు, పంచారామ క్షేత్రాలు వంటి ఎన్నో మానసిక ప్రశాంతతను ఇచ్చే పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సెట్ వెల్ సూపరింటెండెంట్ కెన్నడీ, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యటక శాఖ బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు

సమస్యలతో 12వ వార్డు ప్రజలు సతమతం

ప్రజాశక్తి - భీమవరం

పట్టణంలోని 12వ వార్డు వైఎస్ఆర్ కాలనీ ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. డ్రెయినేజీ, తాగునీరు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు తదితర సమస్యలతో సతమతమవుతున్నారు. బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో వైఎస్సార్ కాలనీ వాసులు అనేక సమస్యలు సిపిఎం నేతల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ నాయకులు ఎం.వైకుంఠరావు మాట్లాడారు. ప్రధానంగా పింఛన్లు, డ్రెయినేజీ, తాగునీటి సమస్యలు ఉన్నాయన్నారు. భర్త చనిపోయి 11 ఏళ్లు అవుతున్నా పింఛన్లు రావడం లేదన్నారు. ప్రభుత్వం ఏటా కరెంట్ ఛార్జీలు పెంచుతూ ట్రూ ఆఫ్ ఛార్జింగ్ పేరుతో కరెంట్ బిల్లు పెంచుతున్నారని విమర్శించారు. కరెంట్ బిల్లు ఎక్కువ వస్తే పింఛను తొలగించడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. తక్షణం అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సర్వేలో మంగ అరుణ, మణి పాల్గొన్నారు

ఎబిఎస్‌వికెకు వంద కుర్చీలు బహూకరణ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

వైద్యం, విద్య, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్ సేవా విజ్ఞాన కేంద్రానికి రైస్‌మిల్లర్ సామంతపూడి సూర్యనారాయణరాజు వంద కుర్చీలను అందజేశారు. మంగళవారం రాత్రి సుందరయ్య భవనంలోని ఎబిఎస్‌వికె సహాయ కేంద్రంలో చిన్న పిల్లల గుండె పరీక్షా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్‌కు సూర్యనారాయణరాజు కుర్చీలను అందించారు. ఎబిఎస్‌వికె ట్రస్ట్ ఛైర్మన్ బి.బలరాం మాట్లాడుతూ సహాయ, సేవా కార్యక్రమాల నిర్వహణకు దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. కుర్చీల కొరతపై చెప్పిన వెంటనే స్పందించి నాణ్యతతో కూడిన కుర్చీలను అందించిన సూర్యనారాయణరాజును ఆయన అభినందించారు. సుమారు సంవత్సర కాలంగా సుందరయ్య భవనంలో వసుధ ఫౌండేషన్, ఎస్ఎల్‌జి హాస్పిటల్స్ (హైదరాబాద్) సహకారంతో వైద్య సేవా కేంద్రం నిర్వహిస్తున్నామని, రోజువారీ ఉచిత వైద్య సేవలతోపాటు పిల్లల గుండె వైద్య నిపుణులు డాక్టర్ కె.విక్రమ్, న్యూరో ఫిజీషియన్ గోపాలం శివన్నారాయణ తదితరుల ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంపులను కూడా నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు, దంతులూరి నారాయణరాజు (గోపీ), టెలికాం పూర్వపు ఉద్యోగి, కవి వేగేశ్న వెంకట సూర్యనారాయణరాజు, విస్సాకోడేరుకు చెందిన వెంకట సూర్యనారాయణరాజు, ఎఎంసి మాజీ సెక్రటరీ పెనుమత్స రామకృష్ణంరాజు, ట్రస్ట్ సభ్యులు బి.వాసుదేవరావు, కన్వీనర్ వి.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సూర్యనారాయణ రాజు అందించిన కుర్చీలు

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ జయప్రదం చేయాలి

సిఐటియు నేతలు

ప్రజాశక్తి - తణుకు రూరల్

మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు, ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న తేదిన జరిగే చలో ఢిల్లీని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.దక్షిణామూర్తి, జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్, పట్టణ కార్యదర్శి గుబ్బల గోపీ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో టి.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. మోడీ ప్రభుత్వం గడిచిన ఎనిమిదేళ్లు కార్పొరేట్ల కోసమే పని చేశారని విమర్శించారు. ఒకపక్క ధరలు పెరిగి జీవనం ఇబ్బందికరంగా మారినా నేటికీ కనీస వేతనం రూ.26 వేలకు పెంచకుండా యజమానులకు అనుకూలంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. మోడీ దృష్టిలో కార్మికులు బానిసలు, వారికి ఎలాంటి హక్కులు ఉండకూడదనే 44 కార్మిక చట్టాలను రద్దు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 8 గంటల పనిని 10, 12 గంటలకు పెంచడం ద్వారా మోడీ కార్మికుల వ్యతిరేకి అని చాటుకున్నారన్నారు. స్కీమ్ వర్కర్స్‌కు కనీసవేతనాలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు చెప్పినా పట్టించుకోని ప్రభుత్వం మోడీదేనన్నారు. మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయకుండా తెలుగు ప్రజలను బిజెపి ప్రభుత్వం మోసగించిందన్నారు. ఈ సమస్యలపై ఏప్రిల్ 5న చలో ఢిల్లీకి ఉద్యోగులు, కార్మికులు, ప్రజాస్వామ్యవాదులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వివి.రాజు, బి.భారతి, ఎ.నిర్మలాదేవి, రాంబాబు, సాంబశివరావు, పద్మారావు, చిన్నారావు, పి.శేషకుమారి, ఎస్.శ్రీనివాస్, కామన మునిస్వామి, ఎన్.ఆదినారాయణబాబు పాల్గొన్నారు.

22.5 కిలోల గంజాయి స్వాధీనం

గంజాయి రహిత జిల్లానే లక్ష్యం: ఎస్‌పి రవిప్రకాష్

ప్రజాశక్తి - పెనుగొండ

జిల్లాను గంజాయి రహితంగా మార్చాలనేది తమ లక్ష్యమని జిల్లా ఎస్‌పి యు.రవిప్రకాష్ అన్నారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని జాతీయ రహదారిపై దొంగరావిపాలెం చెక్‌పోస్ట్ వద్ద 22.570 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారని, దాని విలువ రూ.2.25 లక్షలు ఉంటుందని తెలిపారు. ఎస్ఐ ఎన్‌వివి.రమేష్‌కు అందిన సమాచారం మేరకు దొంగరావిపాలెం పోలీస్ అవుట్‌పోస్టు వద్ద సిద్ధాంతం వెళ్లే రోడ్డులో ఆటోస్టాండ్‌లో ముగ్గురు వ్యక్తులు మైకా సంచులతో నిల్చొని ఉండగా తమ సిబ్బంది వారిని విచారించే ప్రయత్నం చేయగా పారిపోయేందుకు ప్రయత్నించారన్నారు. ఎస్ఐ రమేష్ తన సిబ్బందితో వారిని చాకచక్యంగా పట్టుకుని తనిఖీ చేయగా గంజాయి ఉన్నట్లు గుర్తించారన్నారు. నరసాపురం డిఎస్‌పి కె.రవిమనోహరచారి ఆదేశాల మేరకు సిఐ జివివి.నాగేశ్వరరావు, తహశీల్దార్, రెవెన్యూసిబ్బంది సమక్షంలో ఈ గంజాయిని స్వాధీనం చేసుకున్నారన్నారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా దారవరం గ్రామానికి చెందిన పోతుల శివరాజు (23), అదే గ్రామానికి చెందిన పోటూరి అజయ్ (19), పెనుగొండ మండలం చెరుకువాడకు చెందిన యడ్లపల్లి అభిషేక్ వీరాస్వామి(19)లను అరెస్టు చేసినట్లు వివరించారు. వారి వద్ద నుంచి 22.570 కిలోల 12 గంజాయి ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిని విచారించగా అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో మణికంఠ అనే వ్యక్తి నుంచి రూ.50 వేలకు ఈ ప్యాకెట్లు కొనుగోలు చేసినట్లు తేలిందని, పెనుగొండ పరిసర గ్రామాల్లో అమ్మేందుకు తీసుకొచ్చామని తెలిపారన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి రవిప్రకాష్

సంవత్సరం కాలంగా మట్టిని తవ్వుకుపోతున్న మడుగుపోలవరం సమీప ప్రాంతం

గొంతేరులో అక్రమ తవ్వకాలు..!

ప్రజాశక్తి - వీరవాసరం

మండలంలో గొంతేరు మురుగు కాలువలో మట్టి అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగిపోతున్నాయి. సంవత్సర కాలంగా గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఈ తవ్వకాలపై సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని రైతులు అంటున్నారు. మడుగుపోలవరం వద్ద రాయకుదురు పరిధిలో ఉన్న గొంతేరు మురుగు కాలువల బెర్మ్‌లపై ఉన్న మట్టిని భారీఎత్తున ఇతర ప్రాంతాలకు తరలించేశారు. రాత్రి తొమ్మిది గంటల నుండి తెల్లవారుజాము నాలుగు గంటల మధ్య ఈ మట్టి తవ్వకాలు జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఈ మట్టి తవ్వకాల వ్యవహారంలో భారీగా ముడుపులు చేతులు మారినట్లు ఆరోపణలున్నాయి. ఈ అక్రమ తవ్వకాల వ్యవహారం బహిర్గతం కాకుండా కొంతమంది ప్రజాప్రతినిధులు, స్థానిక గ్రామపెద్దలకు గ్రామ అవసరాల నిమిత్తం తవ్వకందారులు ముడుపులు ముట్టజెప్పినట్లు చెప్పుకుంటున్నారు. ఇటీవల కాలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతుండటంతో వాటి పూడికకు మట్టి అవసరం ఎక్కువైంది. ఈ నేపథ్యంలో మట్టి కొరత ఏర్పడింది. వ్యవసాయ భూముల్లోని మెరకలను ఇప్పటికే తవ్వేయడంతో మట్టి దొరకని పరిస్థితి ఏర్పడింది. దీంతో ఆక్రమణదారులు ప్రభుత్వ భూములపై కన్నేశారు. దీంతో ఏఏ ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల్లో మట్టి దొరుకుతుందో గుర్తించి ఆయ ప్రాంతాల నుండి గుట్టుచప్పుడు కాకుండా మట్టిని తవ్వుకుపోతున్నారు. ఒకపక్క రాయకుదురు

పట్టించుకోని అధికారులు

ఎత్తిపోతల పథకం వద్ద గొంతేరు డ్రెయిన్‌లో మట్టిని తవ్వి పాలకోడేరు మండలంలో జగనన్న లేఅవుట్‌ల పూడికకు తరలిస్తుంటే స్థానిక రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇదే సాకుతో మట్టి అక్రమ తవ్వకందారులు కొద్దిరోజుల క్రితం కలెక్టర్ అనుమతులున్నాయంటూ మరో ప్రాంతంలో మట్టిని కొల్లగొట్టుకుపోయారని స్థానికులు అంటున్నారు. మట్టి అక్రమ తవ్వకాల వల్ల డ్రెయిన్ గట్లపై పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డాయి. వర్షాకాలంలో మురుగు కాలువలో గట్టు అంచులను తాకుతూ నీటి ప్రవాహం సాగుతోంది. ఈ పరిస్థితుల్లో పశువులు మురుగుకాలువలో దిగితే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని రైతు కొండేటి బంగారయ్య ఆందోళన వ్యక్తం చేశాడు. ఈ ప్రాంతంలో మట్టి అక్రమంగా తవ్వుతున్నారంటూ డ్రెయినేజీ అధికారులకు ఫోన్ చేసి చెబితే తవ్వినప్పుడు సమాచారం ఇవ్వాలని, మట్టి తరలిస్తున్న లారీల ఫొటోలు తీయమని చెప్పారని, అయితే తవ్వకాలను అడ్డుకున్న దాఖలాల్లేవని ఆ రైతు తెలిపారు. తాము ఇళ్లకు చేరుకున్న తరువాత రాత్రుళు తవ్వకాలు జరిపితే ఏ విధంగా అడ్డుకోగలమని రైతులు అంటున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే గొంతేరు గట్టును పూర్తిగా తవ్వేసినా పట్టించుకోరని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మట్టి అక్రమ తవ్వకందారులను గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కలెక్టర్ ప్రశాంతికి బెస్ట్ ఎలక్ట్రోలర్ ప్రాక్టీస్ అవార్డు

గవర్నర్ చేతుల మీదుగా ప్రదానం

ప్రజాశక్తి - భీమవరం

కలెక్టర్ పి.ప్రశాంతి రాష్ట్రస్థాయి బెస్ట్ ఎలక్ట్రోలర్ ప్రాక్టీస్ అవార్డును గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ చేతుల మీదుగా అందుకున్నారు. బుధవారం విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన 13వ నేషనల్ ఓటర్స్‌డే సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి ఈ అవార్డు అందుకున్నారు. ఓటరు చైతన్య కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసి, అత్యధిక ఓటర్ల నమోదు, చనిపోయిన వారి ఓట్లు అత్యధికంగా తొలగించడంలో రాష్ట్రంలో ఎంపిక చేసిన ముగ్గురు జిల్లా కలెక్టర్లలో మన జిల్లా కలెక్టర్ ఒకరు. ఈ అవార్డు ప్రధానోత్సవంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్‌రెడ్డి, రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనా, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు పాల్గొన్నారు.



గవర్నర్ నుంచి అవార్డు అందుకుంటున్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి

అర్హులంతా ఓటుహక్కు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఓటు వేయడానికి అర్హులైన ప్రతిఒక్కరినీ ప్రోత్సహించి తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడటమే జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన లక్ష్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ జెవి.మురళీ అన్నారు. బుధవారం భీమవరంలోని బివి.రాజు కళాశాల వద్ద నుండి బైపాస్ సెంటర్ వరకు, బైపాస్ సెంటర్ నుండి బివి.రాజు కళాశాల వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం 13వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మురళీ మాట్లాడుతూ ఏ నాయకుడైతే మన దేశాన్ని ప్రపంచంలో ఉన్నతస్థాయిలో నిలపగలుగుతాడో అటువంటి నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. స్వల్ప విషయాలకు ఓటును అమ్ముకోవద్దని, ఐదు సంవత్సరాలు భద్రతగా ఉండాలంటే మంచి వ్యక్తిని ఎన్నుకోవాలని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటుహక్కు చాలా ప్రధానమైందన్నారు. ప్రతి సంవత్సరం ఓటర్ల జాబితా సవరిస్తారని, కొత్తవారిని చేర్చడం, చనిపోయిన వారి పేర్లు జాబితా నుండి తొలగించడం జరుగుతుందని తెలిపారు. నిరంకుశ రాజు పాలన కంటే మేధావి మౌనం చాలా ప్రమాదమని, మేధావులందరూ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి పౌరుడూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలన్నారు. అనంతరం ఫిజికల్ విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ ఓటర్లు తదితరులను జెసి సత్కరించారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డిఆర్ఒ దాసి రాజు, బివి రాజు కళాశాల ప్రిన్సిపల్ ఐఆర్‌కె.రాజు, తహశీల్దార్ రవికుమార్, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు ప్రజలు అండగా ఉన్నారని ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. యనమదుర్రులో గడపగడపకూ మన ప్రభుత్వంలో భాగంగా బుధవారం ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయో, లేదా అని ఆరా తీశారు. గ్రామస్తులు పలు సమస్యలను ఎంఎల్ఎ దృష్టికి తీసుకురావడంతో అక్కడే ఉన్న వివిధ శాఖల అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన హామీలను 98 శాతానికి పైగా అమలు చేశారన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించడంతో పాటు జల జీవన్ మిషన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. గ్రామ శివారు ప్రాంతాలకు కూడా తాగునీరు, మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా సిఎం జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు సచివాలయానికి రూ.20 లక్షల నిధులు కేటాయించారన్నారు. కార్యక్రమంలో ఎంపిపి పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్‌పిటిసి సభ్యుడు కాండ్రేగుల నరసింహారావు, ఎఎంసి మాజీ ఛైర్మన్ టి.ఏడుకొండలు పాల్గొన్నారు.

పోడూరు : పోడూరులో గడపగడపకూ మన పభుత్వం కార్యక్రమం ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరంగనాథరాజు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను రంగనాథరాజు దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల అభివృద్ధికి, సంక్షేమ పథకాలు అమలుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శెట్టిబత్తుల సువర్ణ రాజు, ఎంపిపి శబ్బితి సుమంగళి, జెడ్‌పిటిసి గుంటూరు పెద్దిరాజు, వైస్ ఎంపిపి రుద్రరాజు సీతారామరాజు, ఎంపిటిసి పొడురి నాగరాజు పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్: ఉల్లంపర్రులో బుధవారం 114వ రోజు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో జెడ్‌పి ఛైర్మన్ కవురు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మద్దాల వాసు, రావడ సతీష్, యండ్ర ప్రసాద్ పాల్గొన్నారు.

పోడూరులో పథకాల గురించి వివరిస్తున్న ఎంఎల్ఎ చెరుకువాడ

విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి - తణుకు

క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిస్తే గుర్తింపు లభిస్తుందని మాంటిస్సోరీ స్కూల్ డైరెక్టర్ అనపర్తి ప్రకాశ్‌రావు అన్నారు. బుధవారం వార్షిక బహుమతి ప్రదానోత్సవంలో భాగంగా విద్య, సాంస్కృతిక క్రీడా విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ స్కూల్లో వివిధ సాంస్కృతిక పోటీల్లో ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచిన 1500 మంది విద్యార్థులకు బహుమతులు అందజేసినట్లు చెప్పారు. ఈనెల 19, 20 తేదీల్లో నిర్వహించిన వార్షిక క్రీడోత్సవాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు, విద్య, సంబంధిత పోటీల్లో రాణించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాలంటీర్లతో సర్వే చేయించాలి

ప్రజాశక్తి - అత్తిలి

వాలంటీర్లతో బేస్ లైన్ సర్వే పూర్తిచేయించాలని అధికారులను ఎంపిడిఒ వివిఎస్.రామారావు ఆదేశించారు. ఎంపిడిఒ కార్యాలయంలో అభివృద్ధి లక్ష్యాలపై బుధవారం సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ వివిఎస్ రామారావు మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో పూర్తి అవగాహనతో పనిచేయాలని, డేటా రూపొందించేటప్పుడు వాలంటీర్ బేస్ లైన్ సర్వే ఆధారంగా డేటా ఉండాలని సూచించారు. నవరత్నాలతో లింకైన ఇండికేటర్స్ డేటా ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. ఐదేళ్ల లోపు పిల్లలు రక్తహీనతకు గురికాకుండా ఎప్పటికప్పుడు పౌష్టికాహారం అందించడంతోపాటు, సంబంధిత మందులు రోజుకు రెండుసార్లు చొప్పున అందజేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి ఎం.శ్రీనివాసరావు, ఎఎస్ఓ శివకుమార్, హౌసింగ్ ఎఇ కె.సత్యనారాయణ మూర్తి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కొడమంచిలిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజాశక్తి - ఆచంట

కొడమంచిలిలో రూ.40 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు సర్పంచి సుంకర సీతారామ్ తెలిపారు. కొడమంచిలి గ్రామ పంచాయతీ పాలకవర్గ సమావేశం సీతారాం అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొడమంచిలిలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు పర్యటించినప్పుడు వచ్చిన వినతులపై సమీక్షించి పలు అభివృద్ధి పనులకు తీర్మానం చేసినట్లు తెలిపారు. శ్రీరంగనాథరాజు సహకారంతో గడప గడపకూ మన ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.40 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వార్డు మెంబర్లు నెక్కంటి రామకృష్ణ, పుప్పాల నాగరాజు, కుసుమే నారాయణమూర్తి, బొంతా సుబ్బారావు, బొక్కా సుబ్బలక్ష్మి, చింతపల్లి దుర్గ పాల్గొన్నారు.

తోలేరు రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - వీరవాసరం

ప్రమాదకరంగా తోలేరు రోడ్డు శీర్షికన ప్రజాశక్తిలో వచ్చిన కథనానికి ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించారు. తోలేరు వెళ్లే రోడ్డు పోలమూరు డ్రెయిన్‌పై వంతెన సమీపంలో రోడ్డు పక్కన కుంగిపోయి ప్రమాదకరంగా మారడంతో వాహనాల రాకపోకలకు కలుగుతున్న ఇబ్బందుల గురించి వివరించడం జరిగింది. ఈ నేపథ్యంలో అధికారులు మరమ్మతులు చేపట్టారు. కుంగిపోయిన ప్రాంతంలో కంకర వేసి ఎత్తు చేశారు. అదే విధంగా ఈ మార్గంలో ఉన్న గోతులను సైతం పూడ్చేశారు.

ఫ్యామిలీ ఫిజీషియన్‌ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

తిల్లపూడి పిహెచ్‌సిలో ఫ్యామిలీ ఫిజీషియన్ విధానాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మహేశ్వరరావు బుధవారం పర్యవేక్షించారు. ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించారు. లంకలకోడేరు పిహెచ్‌సి డాక్టర్ నవ్య జీవన్ రోగులకు వైద్య సేవలందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహేశ్వరరావు మాట్లాడుతూ హెల్త్ అండ్ వెల్త్ సెంటర్లో గర్భిణులకు, బాలింతలకు, మధుమేహం, రక్తపోటు, కంటి చూపు పరీక్షలు ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు. ఫ్యామిలీ ఫిజీషియన్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి కె.ప్రభాకర్, ఎన్‌ఎల్‌హెచ్‌పిఎస్.శైలజ, ఎఎన్ఎం.భాగ్యలక్ష్మి, హైల్త్ అసిస్టెంట్ హరిబాబు పాల్గొన్నారు.

మొగల్తూరు : మొగల్తూరులోని వైఎస్ఆర్ ఆరోగ్య కేంద్రంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం- 2 పరిధిలోని పడమటిపాలెం, నక్కావారిపాలెం, గొల్లగూడెం తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సుమారు 86 మందిని పరీక్షించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారావు, సిబ్బంది విజయలక్ష్మి, సావిత్రి, కె.శ్రీనివాస్, ప్రభాకర్ పాల్గొన్నారు.

పాలకోడేరు వెల్ఫేర్ అసిస్టెంట్‌కు అవార్డు

ప్రజాశక్తి - పాలకోడేరు

పాలకోడేరు సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కనకదుర్గ భవానీకి బెస్ట్ అవార్డు లభించింది. మండలంలో ఇటీవల నిర్వహించిన ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులు, చనిపోయిన ఓటర్ల ఏరివేత, తదితర అంశాలపై విధుల్లో చురుగ్గా పాల్గొని విజయవంతం చేసినందుకుగాను బెస్ట్ బిఎల్ఒ అవార్డు లభించింది. జిల్లా జాయింట్ కలెక్టర్ జెవి మురళి, ఆర్‌డిఒ దాసిరాజు చేతుల మీదుగా కనకదుర్గ భవానీ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, సచివాలయ ఉద్యోగులు ఆమెను అభినందించారు.

గుండెపోటుతో మున్సిపల్ ఉద్యోగి మృతి

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు మున్సిపాల్టీలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న కె.సుదర్శనరావు (50) గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. ఆయనకు ఇటీవల గుండె సర్జరీ కూడా జరిగింది. ఆయన మృతదేహాన్ని మున్సిపల్ కమిషనర్ శేషాద్రి సందర్శించి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ సంతాపం తెలిపింది. సంఘ అధ్యక్షులు అల్లూరి శ్రీనివాసరాజు, కార్యదర్శి ముచ్చర్ల రామకృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షులు ఈద శ్రీరాజ్, ఆర్గనైజర్ చందక కుమార్ రాజా ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

నేరాలు.. ఘోరాలు..

ప్రజాశక్తి - పెనుమంట్ర

ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో మనస్తాపం చెంది వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్టు ఎస్ఐ బి.సురేంద్ర కుమార్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. నెగ్గిపూడికి చెందిన కర్రి లక్ష్మణరెడ్డి (47) ఉపాధి కోసం దుబాయ్ వెళ్లాడు. అనారోగ్యం నేపథ్యంలో అక్కడే పైల్స్ ఆపరేషన్ చేయించుకున్నాడు. అయితే ఈ నెల 17వ తేదీన లక్ష్మణరెడ్డి తన స్వగ్రామం నెగ్గినపూడి వచ్చాడు. ఇంటికొచ్చిన తరువాత ఎవరితో సరిగ్గా మాట్లాడేవాడు కాదని, అనారోగ్యం రీత్యా మానసికంగా బాధపడుతున్నాడని, ఈనెల 23వ తేదీ సోమవారం సాయంత్రం ఆత్మహత్య చేసుకున్నాడని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. మృతునికి భార్య సూర్య రత్నావతి, అబ్బాయి, అమ్మాయి ఉన్నారు.

పెళ్లి చేసుకుంటానని నమ్మించి అత్యాచారం..

రాజు రవిప్రకాష్‌పై కేసు నమోదు

ఆచంట : ప్రేమించానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి బాలికపై పలుమార్లు అత్యాచారానికి వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని భీమలాపురం గ్రామానికి చెందిన పురోహితుడు సన్నిధి రాజు రవిప్రకాష్ ఇంట్లో వల్లూరు గ్రామానికి చెందిన బాలిక పనిచేస్తోంది. ఈ నేపథ్యంలో బాలికకు మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని నమ్మించి పలుమార్లు అత్యాచారానికి పాల్పడి ముఖం చాటేశారు. విషయాన్ని బాలిక తన తల్లికి చెప్పడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఎస్ఐ బిఎస్‌డిఆర్ ప్రసాద్ కేసు నమోదు చేశారు. బుధవారం సాయంత్రం జిల్లా ఎస్‌పి రవి ప్రకాష్, డిఎస్‌పి మనోహర్‌చారి ఎస్ఐ, ప్రసాద్ అత్యాచరానికి పాల్పడిన రాజు రవి ప్రకాష్ ఇంటిని పరిశీలించి, అనంతరం బాధిత కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్‌పి ఆచంటలో నిర్మించిన మోడల్ పోలీస్ స్టేషన్‌ను పరిశీలించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

ఓటు హక్కు వజ్రాయుధం



పాలకోడేరులో ర్యాలీ నిర్వహిస్తున్న సభ్యులు

ప్రజాశక్తి - ఆచంట

ఓటు హక్కు వజ్రాయుధం అని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు తెలిపారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద, కొడమంచిలి పంచాయతీ కార్యాలయం వద్ద ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి తహశీల్దార్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. అనంతరం సీనియర్ ఓటర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు, బహుమతులు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జయలలిత, సీనియర్ అసిస్టెంట్ గాంధీ, వైసిపి రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్ కుమార్, ఆచంట, కొడమంచిలి సర్పంచులు పాల్గొన్నారు.

ఉండి : మండల వ్యాప్తంగా బుధవారం 13వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం నుంచి మెయిన్ సెంటర్ వరకూ అధికారులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మల్లపు రవీంద్ర కుమార్, మండల విస్తరణాధికారి అందే కొండలరావు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం వికలాంగులు, వృద్ధులు, ప్రతిభావంతులైన విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ వీరాస్వామి నాయుడు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు, రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాలకొల్లు : పట్టణంలోని ఎంఎంకెఎన్ఎం మున్సిపల్ హైస్కూల్లో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ నమోదు ఆవశ్యకతను పలువురు విద్యార్థులు కొటేషన్లతో అందంగా తీర్చిదిద్దారు. మున్సిపల్ డిపిఒ కె.వీరభద్రం, టిపిఎస్ ఎస్‌వి.త్రినాథ్‌రావు సందర్శించి విద్యార్థులను అభినందించారు. ఉత్తమ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం సీనియర్ ఓటర్లను మున్సిపల్, రెవెన్యూ ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషాద్రి, ఇన్‌ఛార్జి తహశీల్దార్ డేవిడ్, సివిల్ సప్లై డిటి సుగుణ సంధ్య, ఎలక్షన్ ఎన్రోల్మెంట్ అధికారి అప్పారావు పాల్గొన్నారు.

నరసాపురం : మన, దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కామన బాల సత్యనారాయణ తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైఎన్ కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటిక్స్ సహకారంతో ఇ-క్లాస్ రూమ్ సెమినార్ హాల్‌లో విద్యార్థులకు ఓటు హక్కు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సభకు చినమిల్లి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కామన బాల సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసిన సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా పొలిటిక్స్ డిపార్ట్మెంట్ హెచ్ఒడి రంగరావు, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఎండి జాన్ మాట్లాడుతూ విద్యార్థులు ఓటు హక్కు గురించి ఇతరులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం బాల సత్యనారాయణకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ముద్రించిన 2023 డైరీను ఆయనకు బహూకరించారు. ఈ కార్యక్రమం కళాశాల డీన్ జి.రామకృష్ణ, జాగ్రఫీ డిపార్ట్మెంట్ హెచ్ఒడి ప్రసాద్, పొలిటిక్స్ అధ్యాపకులు మారుతి, ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాలకోడేరు : పాలకోడేరులో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి ఓటర్ల దినోత్సవం ప్రాముఖ్యత వివరించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తహశీల్దార్ షేక్ హుస్సేన్ అధ్యక్షతన డిబెట్, వ్యాసరచన, ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులకు, కొత్తగా ఓటర్ జాబితాలో చేరిన కొత్త ఓటర్లకు ఓటు హక్కుపై అవగాహన కల్పించి అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం బిఎల్ఒలను, సీనియర్ ఓటర్లను సత్కరించారు. కార్యక్రమంలో ఆర్ఐ నాగభూషణరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్ : ఓటర్ల దినోత్సవం సందర్భంగా కొత్తపేట, సగంచెరువు, బల్లిపాడు, పూలపల్లి గ్రామ పంచాయతీలోని సీనియర్ ఓటర్లను సత్కరించారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఒ షరీఫ్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఆయుధం ఓటు హక్కు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్లిపాడు సర్పంచి భూపతిరాజు ఇందిరా దేవి, కొత్తపేట సర్పంచి కవురు భారతి భాస్కర్, సగం చెరువు సర్పంచి కడలి నాగమణి పాల్గొన్నారు.

ఆకివీడు : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎరువులు, పురుగు మందుల వ్యాపారుల సంఘం కళ్యాణ మండపంలో ఓటు హక్కు పై అధికారులు ప్రత్యేక సదస్సు నిర్వహించారు. డిప్యూటీ తహశీల్దార్ రాజ్ కిషోర్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడారు. ముందుగా పాత బస్టాండ్ సెంటర్ వద్ద విద్యా వికాస్ కళాశాల విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ శ్రీకర్ మాట్లాడారు. అనంతరం సీనియర్ ఓటర్లు బొబ్బిలి బంగారయ్య, లంక వెంకటేశ్వర్లు, వంకాయల శ్రీరామ వెంకటరత్నం, కాకరపర్తి మాచయ్య, ఒలేటి సూర్య ప్రకాష్‌రావు, కర్రీ సూర్యనారాయణ, కత్తి వెంకటరమణను సత్కరించారు. కార్యక్రమంలో ఎండిఓ శ్రీకర్, నగర పంచాయతీ కమిషనర్ తిరుమలరావు, ఎంఇఒ రవీంద్ర, నగర పంచాయతీ మేనేజర్ ఎ.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మొగల్తూరు : దేశ భవిష్యత్తు మార్చగలిగిన సత్తా ఒక్క ఓటర్‌కు మాత్రమే ఉందని తహశీల్దార్ జి.అనిత కుమారి సూచించారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పెన్మత్స రంగరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండాలన్నారు. అనంతరం సీనియర్ ఓటర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఆర్‌సి ఆనంద్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ నరేష్, ఆర్ఐ శిరీష పాల్గొన్నారు.

ఏలూరుపాడులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - కాళ్ల

ఏలూరుపాడు గ్రామంలో ఎంపీ కనుమూరి రఘురామ కృష్ణంరాజు నిధులు రూ.35 లక్షలు మంజూరు కావడం అభినందనీయమని గ్రామ సర్పంచి భూపతిరాజు వెంకట జగ్గరాజు అన్నారు. బుధవారం ఏలూరుపాడులో డ్రెయినేజీ, పైప్‌లైన్ పనులకు గ్రామ సర్పంచి భూపతిరాజు వెంకట జగ్గరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి చిన్నాపరపు రాంబాబు మాట్లాడుతూ గాంధీ బజార్ ప్రాంత వాసులు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి వైసిపిని మరోసారి గెలిపించాలని కోరుతున్నారని తెలిపారు. వైసిపి నాయకులు మంతెన రామకృష్ణంరాజు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గాంధీ బజార్‌లో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారని, ప్రస్తుతం రూ.35 లక్షలతో సిమెంట్ డ్రెయినేజీ, పైప్ లైన్ పనులు చేపట్టనున్నామని తెలిపారు. గాంధీ బజార్‌లో రామాలయం నుంచి మార్కెట్ సాయిబాబా గుడి వరకూ డ్రెయినేజీ పనులు చేపట్టేందుకు రూ.20 లక్షలు, పెదపేట మంచినీటి చెరువు నుంచి నాగుల చెరువు వద్ద ఫిల్టర్ బెడ్ల వరకూ పైప్‌లైన్ పనులకు రూ.15 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి టి.రత్నాకరరావు, పంచాయతీ వార్డు సభ్యులు అద్దేపల్లి శ్రావణి, మాన్యం మహాలక్ష్మి, వైసిపి నాయకులు దాట్ల బాపిరాజు, బండ్రెడ్డి ఆదియ్య పాల్గొన్నారు.

కనకరత్నమాలకు గవర్నర్ అవార్డు

ప్రజాశక్తి - ఆచంట

భీమలాపురం గ్రామానికి చెందిన శ్రీదేవి ఆర్యవైశ్య మహిళా సీనియర్ నాయకురాలు, వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు కొత్త కనకరత్నమాల వాకర్స్ క్లబ్ 201 గవర్నర్ అవార్డు అందుకున్నారు. ఆమె చేస్తున్న సేవలను గుర్తించి ఇంటర్నేషనల్ 2023 ప్రెసిడెంట్ ఎస్ఆర్.రవీంద్ర టీం కార్యవర్గంలో ఈ అవార్డు వచ్చింది. ఈ అవార్డును కనకరత్నమాల, వెంకటేశ్వరరావు కలిసి అందుకున్నారు. తనకు ఈ అవార్డు రావడం పట్ల ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు, పాలకొల్లు మాజీ ఎంఎల్‌ఎ బంగారు ఉషారాణి, వాకర్స్ క్లబ్ నాయకులు అభినందనలు తెలిపినట్లు కనకరత్నమాల తెలిపారు.

ఎస్‌కెఎస్‌డి విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి - తణుకు రూరల్

ఆదికవి నన్నయ యూనివర్సిటీ హ్యాండ్‌బాల్ (ఉమెన్) ఇంటర్ కాలేజియేట్ కమ్ యూనివర్సిటీ సెలక్షన్స్ ఈ నెల 23, 24 తేదీన ఐడియల్ కాలేజ్ ఆర్ట్స్, సైన్స్ కాకినాడలో జరిగాయి. ఈ సెలక్షన్స్‌లో ఎస్‌కెఎస్‌డి మహిళా కళాశాల విద్యార్థిని టి.రమ్య సౌత్‌జోన్‌లో ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ కరుటూరి రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ తరుపున మహాత్మాగాంధీ యూనివర్సిటీ కొట్టైలో జరుగు సౌత్‌జోన్ హ్యాండ్‌బాల్ ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొనేందుకు రమ్య ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ చిట్టూరి సత్యఉషారాణి, జాయింట్ సెక్రటరీ చిట్టూరి వెంకటకృష్ణారావు, పరిపాలనాధికారి డి.సుబ్బారావు, వైస్ ప్రిన్సిపల్ యు.సుందరీబాయ్, ఫిజికల్ డైరెక్టర్ ఎం.రత్నకుమారి పాల్గొన్నారు.

పిహెచ్‌సి అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి - ఉండి

ఉండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అభివృద్ధి కమిటీ సమావేశం బుధవారం ఛైర్మన్ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ ఆస్పత్రి అభివృద్ధికి కావాల్సిన చర్యలు చేపట్టే విధంగా సమావేశంలో నిర్ణయించినట్లు నారాయణ రాజు తెలిపారు. ఆసుపత్రిలో ఓపిలు, కాన్పులకు సంబంధించి పురోభివృద్ధికి ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు చొరవ చూపించాలని సూచించారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు కమతం సౌజన్య బెనర్జీ, కె.జానకి శ్రీనివాస్, పిహెచ్‌సి వైద్యులు పాల్గొన్నారు.

తోలేరులో అన్న సమరాధన

వీరవాసరం: తోలేరు గ్రామ దేవతలు పోలేరమ్మ, గంగాలమ్మ జాతర మహోత్సవాలను పురస్కరించుకుని బుధవారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నిఎస్ఐ రమేష్ ప్రారంభించారు. గ్రామ నలుమూలల నుంచి పలువురు అన్నప్రసాదాలు స్వీకరించారు. మహిళలు పసుపు, కుంకుమలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని, సర్పంచి వేండ్ర లీలాకృష్ణ, మాజీ జెడ్‌పిటిసి పోలిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

బాధితులకు ఎంఎల్‌ఎ నిమ్మల చేయూత

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

ఇటీవల దగ్గులూరులో జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు దగ్ధమై నిరాశ్రయులైన కుడిపూడి వీర్రాజు కుటుంబానికి ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు ధర్మారావు ఫౌండేషన్ ద్వారా నిత్యావసర సరుకులు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సాగర్ సత్యనారాయణ, అందే వీరభద్రం, రుద్ర, నాయకులు పాల్గొన్నారు

CHANGE OF NAME

I GUNNAM CHIRANJEEVI SRINIVASU S/o. **Rattaiah**, Resident of Alampuram Village, Pentapadu Mandalam W.G.Dist Andhra Pradesh . Have changed My father Name from **GUNNAM RADHA RATTAYYA** (old Name) to **GUNNAM RATTAIAH** (New Name) Hence after All My Documents (passport, Aadhar etc.,) and Correspondence will continue with my Name **Gunnam Chiranjeevi Srinivasu S/o. Gunnam Rattaiah**

CHANGE OF NAME

I REDDY YESU BABU, S/o. Simhachalam, D.No. 8-90, Velamapeta, Near Ramalayam, Ganapavaram, Eluru District, A.P. 534 198, have changed my name from **REDDY YESU** (Old Name) to **REDDY YESU BABU** (New Name). Hence after all my documents (Passport etc.,) and correspondence will continue with my New Name **REDDY YESU BABU,** Ganapavaram, Cell: 9885970336.

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 1/2008 in
I.A. No. 561/2022 in **O.S. No. 192/2008**

బిట్వీన్:
ప్రత్తిపాటి వెంకటరత్నం @ గాంధీ -వాది
మరియు
ప్రత్తిపాటి వెంకటరావు, వగైరాలు -రెస్పాండెంట్
టు:
5వ రెస్పాండెంట్:
ప్రత్తిపాటి గిరికుమార్, తండ్రి: ప్రత్తిపాటి మురళీధరరావు, పోస్ ఆఫీసు వద్ద, పోతవరం గ్రామము, నల్లజర్ల మండలము, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

వాది, ప్రత్తిపాటి వెంకటరావు వగైరాలపై చేసిన పై నెంబరు దావాలో, పిటీషన్లుపై మీకు వాది కోర్టు ద్వారా, పోస్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు కావాలని తీసుకొనకుండా నిరాకరించినందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీ పై ఈ పేపరు ప్రకటన ద్వారా ఉత్తర్వులు యిచ్చినందున, మీరు స్వయంగాను, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు **దివి. 30-01-2023 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

దేవదాసు రామావతారము
అడ్వకేట్ మరియు నోటరీ, తాడేపల్లిగూడెం

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 1/2008 in
I.A. No. 560/2022 in **O.S. No. 192/2008**

బిట్వీన్:
ప్రత్తిపాటి వెంకటరత్నం @ గాంధీ -వాది
మరియు
ప్రత్తిపాటి వెంకటరావు, వగైరాలు -రెస్పాండెంట్
టు:
5వ రెస్పాండెంట్:
ప్రత్తిపాటి గిరికుమార్, తండ్రి: ప్రత్తిపాటి మురళీధరరావు, పోస్ ఆఫీసు వద్ద, పోతవరం గ్రామము, నల్లజర్ల మండలము, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

వాది, ప్రత్తిపాటి వెంకటరావు వగైరాలపై చేసిన పై నెంబరు దావాలో, పిటీషన్లుపై మీకు వాది కోర్టు ద్వారా, పోస్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు కావాలని తీసుకొనకుండా నిరాకరించినందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీ పై ఈ పేపరు ప్రకటన ద్వారా ఉత్తర్వులు యిచ్చినందున, మీరు స్వయంగాను, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు **దివి. 30-01-2023 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

దేవదాసు రామావతారము
అడ్వకేట్ మరియు నోటరీ, తాడేపల్లిగూడెం

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 1/2008 in
I.A. No. 565/2022 in **O.S. No. 192/2008**

బిట్వీన్:
ప్రత్తిపాటి వెంకటరత్నం @ గాంధీ -వాది
మరియు
ప్రత్తిపాటి వెంకటరావు, వగైరాలు -రెస్పాండెంట్
టు:
5వ రెస్పాండెంట్:
ప్రత్తిపాటి గిరికుమార్, తండ్రి: ప్రత్తిపాటి మురళీధరరావు, పోస్ ఆఫీసు వద్ద, పోతవరం గ్రామము, నల్లజర్ల మండలము, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

వాది, ప్రత్తిపాటి వెంకటరావు వగైరాలపై చేసిన పై నెంబరు దావాలో, పిటీషన్లుపై మీకు వాది కోర్టు ద్వారా, పోస్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు కావాలని తీసుకొనకుండా నిరాకరించినందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీ పై ఈ పేపరు ప్రకటన ద్వారా ఉత్తర్వులు యిచ్చినందున, మీరు స్వయంగాను, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు **దివి. 30-01-2023 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

దేవదాసు రామావతారము
అడ్వకేట్ మరియు నోటరీ, తాడేపల్లిగూడెం

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి కార్యాలయము, వరంగల్ జిల్లా, హన్మకొండ
మధ్యవర్తిత్వం పిటిషన్ నెం. 283 of 2022

బిట్వీన్:
M/s. మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, హన్మకొండ బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ ఫోర్‌మెన్/ సీనియర్ బ్రాంచ్ మేనేజరు శ్రీ యం.కృష్ణారావు ...డిస్‌ప్యూటెంట్
మరియు
శ్రీ యం.వెంకటపతి మరియు ఇతరులు -అపోనెంట్స్

అపోనెంట్ నెం.8:
గుట్ల డేవిడ్ రాజాశేఖర్, తండ్రి: తిమోతి, అడ్రస్: ఇంటి నెం. 11-15-37, పోతులవారి వీధి, గునుపూడి, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పైన తెలిపిన డిస్‌ప్యూటెంట్ కంపెనీ వారు మొదటి అపోనెంట్ నెం. 1 నుండి 11 గురిపై చిట్ నెం. LT2VHK-34 లో బకాయి **రూ. 40,07,600/-లు** రాబట్టుకొనుటకు పైన తెలిపిన మధ్యవర్తిత్వం పిటిషన్ దాఖలు చేసినారు. ఇప్పటివరకు రెండు వాయిదాలలో డిప్యూటీ చిట్ రిజిస్ట్రార్/ ఆర్బిట్రేటర్ కార్యాలయము నుండి నోటీసులు పంపినా కూడా మీరు హాజరు కాలేదు. కావున మీరు **తేది. 10-02-2023 రోజున ఉదయం 11.00 గంటలకు** స్వయముగా గాని, లాయరు గారి ద్వారా గాని హాజరు కావలెను. మీరు హాజరు కాని యెడల సంబంధిత రికార్డులు మరియు క్లెయిమ్ పిటిషన్ పరిశీలించి డిస్‌ప్యూటెంట్ వాదన విని అవార్డు సర్టిఫికెట్ ఇవ్వబడును అని తెలియజేయడమైనది.

జిల్లా రిజిస్ట్రార్, వరంగల్
సం/- **డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్**
స్థలం: **O/o. డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్**
(జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం)
హన్మకొండ వడ్డేపల్లి 100 ఫీట్ రోడ్డు,
తేది:25-1-23 హన్మకొండ, హన్మకొండ జిల్లా

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 1/2008 in
I.A. No. 563/2022 in **O.S. No. 192/2008**

బిట్వీన్:
ప్రత్తిపాటి వెంకటరత్నం @ గాంధీ -వాది
మరియు
ప్రత్తిపాటి వెంకటరావు, వగైరాలు -రెస్పాండెంట్
టు:
5వ రెస్పాండెంట్:
ప్రత్తిపాటి గిరికుమార్, తండ్రి: ప్రత్తిపాటి మురళీధరరావు, పోస్ ఆఫీసు వద్ద, పోతవరం గ్రామము, నల్లజర్ల మండలము, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

వాది, ప్రత్తిపాటి వెంకటరావు వగైరాలపై చేసిన పై నెంబరు దావాలో, పిటీషన్లుపై మీకు వాది కోర్టు ద్వారా, పోస్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు కావాలని తీసుకొనకుండా నిరాకరించినందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీ పై ఈ పేపరు ప్రకటన ద్వారా ఉత్తర్వులు యిచ్చినందున, మీరు స్వయంగాను, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు **దివి. 30-01-2023 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

దేవదాసు రామావతారము
అడ్వకేట్ మరియు నోటరీ, తాడేపల్లిగూడెం

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 1/2008 in
I.A. No. 562/2022 in **O.S. No. 192/2008**

బిట్వీన్:
ప్రత్తిపాటి వెంకటరత్నం @ గాంధీ -వాది
మరియు
ప్రత్తిపాటి వెంకటరావు, వగైరాలు -రెస్పాండెంట్
టు:
5వ రెస్పాండెంట్:
ప్రత్తిపాటి గిరికుమార్, తండ్రి: ప్రత్తిపాటి మురళీధరరావు, పోస్ ఆఫీసు వద్ద, పోతవరం గ్రామము, నల్లజర్ల మండలము, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

వాది, ప్రత్తిపాటి వెంకటరావు వగైరాలపై చేసిన పై నెంబరు దావాలో, పిటీషన్లుపై మీకు వాది కోర్టు ద్వారా, పోస్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు కావాలని తీసుకొనకుండా నిరాకరించినందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీ పై ఈ పేపరు ప్రకటన ద్వారా ఉత్తర్వులు యిచ్చినందున, మీరు స్వయంగాను, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు **దివి. 30-01-2023 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

దేవదాసు రామావతారము
అడ్వకేట్ మరియు నోటరీ, తాడేపల్లిగూడెం

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 1/2008 in
I.A. No. 564/2022 in **O.S. No. 192/2008**

బిట్వీన్:
ప్రత్తిపాటి వెంకటరత్నం @ గాంధీ -వాది
మరియు
ప్రత్తిపాటి వెంకటరావు, వగైరాలు -రెస్పాండెంట్
టు:
5వ రెస్పాండెంట్:
ప్రత్తిపాటి గిరికుమార్, తండ్రి: ప్రత్తిపాటి మురళీధరరావు, పోస్ ఆఫీసు వద్ద, పోతవరం గ్రామము, నల్లజర్ల మండలము, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

వాది, ప్రత్తిపాటి వెంకటరావు వగైరాలపై చేసిన పై నెంబరు దావాలో, పిటీషన్లుపై మీకు వాది కోర్టు ద్వారా, పోస్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు కావాలని తీసుకొనకుండా నిరాకరించినందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీ పై ఈ పేపరు ప్రకటన ద్వారా ఉత్తర్వులు యిచ్చినందున, మీరు స్వయంగాను, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు **దివి. 30-01-2023 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

దేవదాసు రామావతారము
అడ్వకేట్ మరియు నోటరీ, తాడేపల్లిగూడెం

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
భీమవరం శాఖ, డి.నెం.2-1-39, రామ్స్ ప్లాజా, జె.పి. రోడ్డు, భీమవరం - 534202.
ఫోన్ నెం.:08816-222540, 224124/125, ఇ-మెయిల్ : iob1091@iob.in

స్వాధీనతా ప్రకటన
[స్థిరాస్తి కొరకు - అనుబంధం IV - రూల్8(1)]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారులు : లేటు శ్రీ సబ్బిశెట్టి డివివిపి శ్రీనివాస రావు,** డోర్ నెం.3-101, కొత్త రామాలయం దగ్గర, ఏలూరుపాడు గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా - 534236 (ఇకపై 'ఋణగ్రహీతలు'గా సూచిస్తారు).
చట్టబద్ధ వారసులు : 1) శ్రీమతి శ్రీరామలక్ష్మి, భర్త : లేటు శ్రీ సబ్బిశెట్టి డివివిపి శ్రీనివాసరావు, 2) శ్రీ సబ్బిశెట్టి హరీష్, తండ్రి : లేటు శ్రీ సబ్బిశెట్టి డివివిపి శ్రీనివాస రావు, 3) శ్రీ యు బి ప్రకాష్, తండ్రి : లేటు శ్రీ సబ్బిశెట్టి డివివిపి శ్రీనివాస రావు, డోర్ నెం.3-101, కొత్త రామాలయం దగ్గర, ఏలూరుపాడు గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా - 534236. **మరణించిన ఋణగ్రహీత శ్రీ సబ్బిశెట్టి డివివిపి శ్రీనివాస రావు యొక్క ఇతర చట్టపరమైన వారసులందరూ** బ్యాంకుకు వెల్లడించలేదు. వారు మొత్తం బకాయిపడిన సొమ్ము **ది.31-08-2022 నాటికి రూ.1,15,12,792/- (అక్షరాల ఒక కోటి పదిహేను లక్షల పన్నెండు వేల ఏడు వందల తొంభై రెండు రూపాయలు మాత్రము) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారము తదుపరి జమకూడు వడ్డీ, ఛార్జీలు మొ॥నవి** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.01-11-2022న డిమాండు నోటీసు జారీచేయడమైనది.**

(1) ఋణగ్రహీత/ హామీదారులు బకాయిసొమ్ము చెల్లించడంలో విఫలమైనందున, సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.24-01-2023న స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీసు ఇచ్చి తెలియజేయడమైనది.

(2) సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటిలావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా **ది.31-08-2022 నాటికి బకాయిసొమ్ము మొత్తం రూ.1,15,12,792/- మరియు కాంట్రాక్ట్యువల్ రేటుప్రకారము తదుపరి జమకూడు వడ్డీ మరియు అంగీకరించిన రెస్ట్స్, ఛార్జీలు మరియు డిమాండ్ నోటీసులో పేర్కొనబడిన తేదీ తరువాత జరిపిన చెల్లింపులు మినహాయించగా స్వాధీనత తేది నాటికి చెల్లించవలసిన బకాయిసొమ్ము రూ.1,21,10,069/- మరియు కాంట్రాక్ట్యువల్ రేటుప్రకారము తదుపరి జమకూడు వడ్డీ మరియు రెస్ట్స్, ఛార్జీలు మొ॥నవి** ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా **ఋణగ్రహీతకు** మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమైనది.

(3) సదరు చట్టంలోని సబ్ సెక్షన్ (8) ఆఫ్ సెక్షన్ 13 యొక్క నిబంధనలు ప్రకారం గడువు సమయంలోపు పూర్తి బకాయిలు చెల్లించి ఋణగ్రహీతలు సెక్యూరిటీలను తిరిగి పొందే వీలును గమనించవలసినదిగా కోరుచున్నాము.

స్థిరాస్తుల యొక్క వివరములు

ఆస్తి 1 : (లేటు శ్రీ సబ్బిశెట్టి డివివిపి శ్రీనివాసరావు పేరున గల ఆస్తి)
ఐటమ్ 1 : (కైకలూరు యస్‌ఆర్‌ఓలోని తేది.12.01.2011 నాటి దస్తావేజు నెం.86/2011 క్రింద ఆస్తి)
ఆర్.యస్.నెం.1786/1 క్రింద ఎ.1.90 సెంట్లు విస్తీర్ణములోని ఎ.0.77 సెంట్లు మరియు ఆర్.యస్.నెం.1783/3లోని ఎ.0.23 సెంట్లు మొత్తం ఎ.1.00 సెంట్లు 0.404 హెక్టార్లు విస్తీర్ణము గల ఫిష్ ట్యాంక్స్ యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** ఇరిగేషన్ బోదె, **దక్షిణం :** నక్కా పాపమ్మ యొక్క భూమి, **పడమర :** డ్రైనేజి బోదె, **ఉత్తరం :** బోధనపు వీర సత్యనారాయణ యొక్క భూమి.
ఐటమ్ 2 : (కైకలూరు యస్‌ఆర్‌ఓలోని తేది.25.06.2009 నాటి దస్తావేజు నెం.1508/2009 క్రింద ఆస్తి)
ఆర్.యస్.నెం.1781/1 క్రింద ఎ.2.24 సెంట్లు ఆర్.యస్.నెం.1782/3లోని ఎ.2.28 సెంట్లు మరియు ఆర్.యస్.నెం.1783/1లోని ఎ.0.20 సెంట్లు, ఆర్.యస్.నెం.1783/5లోని ఎ.0.11 సెంట్లు మొత్తం ఎ.4.83 సెంట్లు 1.956 హెక్టార్ల విస్తీర్ణము గల ఫిష్ ట్యాంక్స్ యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** బోదనపు సత్యనారాయణ యొక్క భూమి, **దక్షిణం :** రెడ్డి గారి యొక్క భూమి, **పడమర :** ఇరిగేషన్ బోదె, **ఉత్తరం :** రోడ్డు.
మొత్తం 2 ఐటమ్స్‌లోని కృష్ణా జిల్లా, కైకలూరు సబ్ రిజిస్ట్రార్, సంతోషపురం గ్రామ పంచాయతి, కలిదిండి వద్ద గల ఎ.5.83 సెంట్ల విస్తీర్ణము గల భూమి.
ఆస్తి 2 : (లేటు శ్రీ సబ్బిశెట్టి డివివిపి శ్రీనివాసరావు పేరున గల ఆస్తి) (కైకలూరు యస్‌ఆర్‌ఓలోని తేది.06.06.2013 నాటి దస్తావేజు నెం.1835/2013 క్రింద ఆస్తి)
కృష్ణా జిల్లా, కలిదిండి మండలం, సంతోషపురం గ్రామం లోని ఆర్.యస్.నెం.1554/1, 1554/2 వద్దగల ఎ.2.76 సెంట్ల విస్తీర్ణము గల ఫిష్ ట్యాంక్స్ యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** ఇరిగేషన్ బోది & పెద లంక కెనాల్, **పడమర :** పోట్రు పాండరంగారావు యొక్క ట్యాంక్ భూమి, **ఉత్తరం :** డ్రైనేజి బోది, **దక్షిణం :** పోట్రు విజయ కుమార్ యొక్క ట్యాంక్ భూమి,

ప్రదేశం : భీమవరం
తేది : 24-01-2023
సం/- అధీకృత అధికారి
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్